# అమృతం త్రాగిన అసురుడు

– సింహ ప్రసాద్

"పోలింగు ప్రశాంతంగా ముగిసిందండీ"

"ప్రశాంతంగా జరిగిందా ఘర్షణలు జరిగాయా అన్న వార్తలు కావాల్సింది నాక్కాదు పేపరోళ్ళకి టీవీ వాళ్ళకీనూ !" "వినుక్కున్నారు అప్పారాయుడు.

"మీరు నిలబడ్డ ఎలక్షన్ కదండీ..." అయోమయంగా చూస్తూ అన్నాడు ఆయన అనుచర ప్రముఖుడు.

"అందుకేరా గాలి ఎటు వీచిందో నాక్కావాలి గాని గొడవలు జరిగాయోలేదో తలలు పగిలాయో లేదో నాకెందుకు రా ?'

"ఆ మాట్లో వచ్చారా. గాలేవిటండీ పెనుగాలి వీచేసింది. ఓట్లన్నీ మీవే ఎగస్పార్టీ వాడికి డిపాజిట్టు గల్లంతంటే నమ్మండి"

ఆనందం ఆయన మనస్సులో రెప రెపలాడింది.



"నిజమేనా అని"

"మీతో పరాచికాలాడతానా చెప్పండి. ఈసారి మీరు మంత్రి కావడం ఖాయం" తెగేసి చెప్పేడు.

"అదే జరిగితే నీకేదో చిన్న పదవి కట్టబెట్టించేస్తాన్లా"

"మిమ్మల్నే నమ్ముకున్నాను.. "

"నా మాటంటే ఏమిటో చూద్దువు గానిరా"

క్రితం ఎన్నికల్లోనూ అచ్చం ఇవే మాటలన్నారని గుర్తొచ్చినా పట్టించుకోకుండా ఆనందపడి పోయాడు. "నా గురించైనా మీరు మంత్రి అయి తీరతారండీ "

పరమానంద పడిపోయారు అప్పారాయుడు.

గెలుస్తాడో ఎవడు గల్లంతవుతాడో తెలీని విచిత్ర పరిస్థితి. తన ప్రత్యర్థి చాలా గట్టివాడు. పైగా ఆర్థిక పుష్టి కలవాడు. అతడ్తో ఢీ కొనడానికి అన్ని వనరులూ సమకూర్చుకుని గోదాలోకి దిగక తప్పలేదు.

పార్టీ ఇచ్చిన ఫండూ అడక్కుండా వచ్చిన డొనేషన్లూ మొహమాటపెట్టి వసూలు చేసిన చందాలూ సరిపోలేదు. స్వంతంగా ఆరు

లకారాల వరకూ ఖర్చు పెట్టక తప్పలేదు.

ప్రచార సామాగ్రి ఇచ్చి డబ్బు వెదజల్లి వూరుకున్నాడా ? లేదు లేదు. గత పదిహేను రోజుల్నుంచీ సరైన తిండీ నిద్రా విశ్రాంతీ లేకుండా వూరూరూ తిరిగాడు. ఓటున్న మా రాజుకల్లా దండం పెట్టాడు. పలుకుబడి వున్న నాయకుడ్నల్లా చేరదీశాడు. అవసరాన్ని బట్టి కులాన్ని మతాన్ని బంధుత్వాన్ని స్నేహాన్ని అధికారాన్ని అన్నిటినీ వుపయోగించుకున్నాడు. మహత్తు వుందన్న దేవుళ్ళందరికీ మొక్కేడు. నరం లేని నాలికతో వాగ్దానాల వర్షం కురిపించాడు. ముఖ్యంగా ముఖ్యమంత్రిని రప్పించి బహిరంగ సభ పెట్టాడు. జనాన్ని లారీల్లో తోలుకొచ్చి గొప్ప షో నిర్వహించాడు.

ఏమైతేనేం కష్టానికి తగ్గ ఫలం లభించబోతోంది. మళ్ళీ యమ్మెల్యే పదవి వరించబోతోంది. అంతేకాదు. ఈ సారి కులం వారీ కోటాలో మంత్రి పదవి లభించడం కూడా ఖాయం.

వుబ్బి తబ్బిబ్బయ్యారు అప్పారాయుడు.

మెజారిటీ ఎంతొస్తుందన్నదె చెప్పలేమన్నారు. ఆ వెంటనే ఎంత రావొచ్చోనని తర్జన భర్జన గర్జనల్లో పడ్డారు కూడా.

శ్రీ మహా విష్ణువు శేష పాన్పుమీద కూర్చుని చిద్విలాసంగా నవ్వుతూ చూసినట్టు చూస్తుండిపోయారు అప్పారాయుడు.

"పార్టీ కార్యకర్తలు నలువైపుల్నుంచీ వస్తున్నారు. పోలింగు సరళి గురించి వివరాలు చెబుతున్నారు.

అంతా చెప్పే దొక్కటే గెలుపు ఖాయం. మెజారిటీ ఎంతొస్తుందన్నదే చెప్పలేమన్నారు. ఆ వెంటనే ఎంత రావచ్చోనని తర్జన భర్జన గర్జనల్లో పడ్డారు కూడా."


పార్టీ కార్యకర్తలు నలువైపుల్నుంచీ వస్తున్నారు. పోలింగు సరళి గురించి వివరాలు చెబుతున్నారు.

అంతా చెప్పేదొక్కటే. గెలుపు ఖాయం.

కాస్సేపటికి గుర్తొచ్చిందాయనకి పల్లపువూళ్ళ నుంచి ఎవరూ రాలేదు ఎలాటి వార్తా రాలేదని. ఆ ప్రాంతంలో లేబర్ చాలా ఎక్కువ. అసలు విజయ నిర్ణేశకులు వాళ్ళే అంటె అతిశయోక్తి కాదు. వారి మీద ఏ పార్టీకీ సరైన పట్టులేదు. పైగా గంతులేసే కుర్రకారు ఎక్కువ.

వాళ్ళంతా తనకి ఓటేశారో లేదో నన్న శంకమొలకెత్తింది.

"మెజారిటీ సంగతలా వుంచండి. పల్లపూళ్ళలో మనకి ఓట్లు సరిగ్గా పడలేదంట తెలుసా ?" వివరాలు తెలిసినట్టే అన్నారు అప్పారాయుడు



అంతా నిశ్శబ్దంగా వుండిపోయారు.

గుండె రొద చేస్తోంటే సన్నగా చెమటలు పడుతోంటే అన్నారు "మాట్లాడరేం రా"

"అటుకేసి మనకి సరిగ్గా పడని మాట నిజమేనండి" ఒప్పేసుకున్నాడొకడు.

చెళ్ళున తగిలాయా మాటలు.

అయితే అన్ని చోట్లా అదే పరిస్థితి కాదు కదా ? వీళ్ళంతా నిజం దాచి అబద్ధాల అంకెలతో మోసపుచ్చటం లేదు కదా ?

కాళ్ళ క్రింది భూమి కంపించి నట్లనిపించింది. కలవర పడ్డారు.

అదే జరిగితే ?

గుండెలు గుభిల్లు మన్నాయి.

పదవి పోతుంది. పరువు పోతుంది. పరపతీ పోతుంది. ఇన్నాళ్ళూ నానా గడ్డీ కరచి సంపాదించిన సొమ్ము పోతుంది.

తను చెప్పింది విని ఇచ్చిందీ పుచ్చుకుని పోసింది త్రాగి జైజైలుకొట్టిన జనం తనని మోసగిస్తారా ? అంత విశ్వాస ఘాతకులా ?

ఏం చెప్పగలం ?

తను మాత్రం నిజాయితీగా ప్రవర్తించాడా ? లేదే ?

క్రితం ఎన్నికల్లో నిజాయితీగా ప్రవర్తించాడా ? లేదే !

క్రితం ఎన్నికల్లో ప్రతి పక్షం తరఫున పోటీ చేశాడు. నెగ్గాడు. వెంటనే మకాం రాజధానికి మార్చేశాడు. ఆ తర్వాత ఏ మంత్రో వచ్చినప్పుడో ప్రారంభోత్సవాలకో చుట్టపు చూపుగా వచ్చేడంతే నియోజక వర్గానికి.

జనాన్నీ జనానికి చేసిన వాగ్దానాలనీ నియోజక వర్గపు బాగోగుల్నీ పూర్తిగా మర్చిపోయాడు.

అధికారాన్ని డబ్బుగా మార్చుకునే ప్రక్రియలో మునిగిపోయాడు.

ఇంతలో అధికార పక్షం చీలిపోయింది. అధికారంలో కొనసాగటానికి బలం తక్కువైంది. తనూ మరికొందరూ కలిసి తమ పార్టీ లోంచి చీలిపోయి అధికార పార్టీలోకి జంప్ చేశారు. విలువైన కాంట్రాక్టులూ కార్పోరేషన్ ఛైర్మన్ గిరీ దక్కాయి. పాతిక లకారాలు వెన కేసుకున్నాడు.

అంతా బాగానే వుందని సంబర పడు తోంటే అనమ్మతి అగ్గి రాజుకుని పెద్ద మంటయ్యింది. ప్రభుత్వం కప్పల తక్కెడ అయ్యింది. ఫలితంగా మధ్యంతర ఎన్నిక లొచ్చిపడ్డాయి.

అధికార పార్టీ వారు తనని అదోలా చూశారు. సీటివ్వం పొమ్మన్నారు. నీలాటి వాడ్ని ఎవరూ నమ్మలేరన్నారు. కాళ్ళా వేళ్ళా పడ్డారు. డబ్బు సంచులందిచ్చారు. కులం వారిని ప్రోగేశారు. విజ్ఞప్తులు చేయించారు. కడకి ఎలాగైతేనేం పార్టీ టిక్కెట్టు తెచ్చుకోగలిగారు.

జరిగిందేదో జరిగిపోయింది. ఇక బుద్ధిగా వుంటాననీ ప్రజా సేవే తన ధ్యేయమనీ చెప్పి చెంపలేసుకున్నారు.

జనం నమ్మారో లేదో ఓట్లు లెక్కించే వరకూ తెలీదు !

తన నుదుట ఏం రాసి పెట్టి వుందో !

తన గీతలో మళ్ళీ పదవీ యోగం వుందో లేదో !

అందర్తో బాటు అక్కడ కూర్చో లేక పోయారు. స్థిమితంగా వుండ లేక పోయారు. అప్పారాయుడు. లోపలికెళ్ళారు. రెండు పెగ్గులు విస్కీ లాగించారు. మంచి నీళ్ళు తాగి నట్టన్పించింది. మరి మూడు పెగ్గులు ఖాళీ అయ్యాయి.

నిషా ఎక్కటం లేదు.

నిజాలు కళ్ళముందు నీడల్లా కదుల్తున్నాయి. భయపెడుతున్నాయి.

పాపం జనం గోవుల్లాటోళ్ళు. గడ్డి తిని పాలు ఇస్తుంటారు. గడ్డి వెయ్యకుండా పాలు పితికేసుకుందామని చూస్తూంటారు తన లాంటి వెర్రి గొల్లలు.

ఎంత దారుణం నిజంగా.

ఎక్కి వచ్చినమెట్లని తన్నెయ్యడమంటే రాక్షసత్వమే మరి. ఆ రాత్రంతా అప్పారాయుడు మధన పడుతూనే వున్నారు. తాగుతూనే వున్నారు. గొ గొణుక్కుంటూనే వున్నారు. తూలుతూనే వున్నారు. పేలుతూనే వున్నారు.

ఆఖరికెప్పుడెలా మత్తులో కూరుకు పోయారో ఆయనకే తెలీదు.

లేచే సరికి భళ్ళున తెల్లారిపోయింది.

దిన పత్రికలన్నీ తెప్పించి చూశారు. రాష్ట్ర పరిస్థితి ముఖ్యమన్పించలేదు. ఏ పార్టీకి మెజార్టీ వస్తుందన్నదీ అప్రధాన మన్పించింది. కేవలం తన నియోజక వర్గ పరిస్థితి గురించే ఆత్రంగా వెదికారు. ఎక్కడా ఎన్నికల సరళి గురించి వ్యాఖ్యానించలేదు. పోలింగు విధానం గురించీ చెదురు మదురు ఘటనల గురించీ రాసి వూరుకున్నార్తప్ప తన విజయావకాశాల గురించి పిసరంత కూడా రాయలేదు.

విసిరి కొట్టారు.

చాలా అసహనంగా వుంది.

రేపు కౌంటింగ్ మొదలవుతుంది. రాత్రికి గాని ఏ సంగతీ తెలీదు.

రేపేం కానుందో ? !

ఎవరెవరో వస్తున్నారు. ఫోన్లలో పలక రిస్తున్నారు. విజయం మీదే అంటున్నారు. తర్కిస్తే నీళ్ళు నములుతున్నారు.

భరించరానిదిగా వుంది పరిస్థితి.

పార్టీ స్థానిక నాయకుడొచ్చాడు. గ్రామాల వారీ పోలైన ఓట్ల గురించీ తమకి పడే ఓట్ల గురించీ అంచనాలు వేసుకొచ్చాడు. దాని ప్రకారం అప్పారాయుడు పాతికవేల మెజార్టీతో గెలవటం ఖాయం.

మహదానంద పడిపోయారాయన.

అవునవును. అలాగే జరుగుతుంది. ప్రత్యర్థి కాగితం పులి. అతగాడికి బొత్తిగా పేర్లేదు. తను కూడా నియోజక వర్గంలో బాగా తిరిగాడు ప్రచారానికి. చాలా మందికి చాలా పనులు చేసి పెడతానని ప్రమాణాలు చేశాడు కూడా. పైగా తను గెలిస్తే మంత్రి నవుతాననీ అప్పుడు పెద్ద పెద్ద అభివృద్ధి పనులు చేసి పెట్టగలననీ జనానికి తెలుసు. అందు గురించైనా తనని గెలిపించి తీరతారు.

పార్టీ మారినందున మేలే జరిగిందని

---

★ సృష్టిలో తినడం తప్ప యేమీ ఎరగనివి జంతువులు. మనుషులు కాదు. ఆడదిమాత్రం ఆ జంతువుగానే వుంది. ఇంకా వంట చెయ్యడం, నగలు మొయ్యడం, రెండు పనులెక్కువ నేర్చుకుంది యిన్ని శతాబ్దాలకి.

★ అర్హత లేని స్త్రీని తన శక్తినంతటితోనూ గుడ్డిగా ప్రేమించే వుత్తమ పురుషుడంత నిర్భాగ్యుడు వుండబోడు.

— చలం

చెప్పాలి. కొత్తపార్టీ వారంతా తనకే ఓటు చేసుంటారు. పాత పార్టీ లోని స్నేహితులూ శ్రేయోభిలాషులూ ఆశ్రితులూ కూడా తనకే ఓటు వేసుంటారు. ఒక రకంగా తన ఓటు బ్యాంకు పెరిగిందన్న మాట. ఇహ అధికార పార్టీలో వుంటేనే ప్రభుత్వంలో పనులు జరుగుతాయన్న సంగతి అందరికీ తెలిసిందే గనుక తనవెవరూ తప్పుపట్టరు.

మెజార్టీ ఎంతన్నది చెప్పటం కష్టం గాని గెలుపు మాత్రం తనదే. అందులో ఎలాటి సందేహానికీ ఆస్కారం లేదు గాక లేదు !

బ్యాండు మేళం బాణా సంచా ఏర్పాట్లు చేస్తామంటూ వుత్సాహపడ్డారు కార్యకర్తలు.

"భారీగా ఏర్పాట్లు చెయ్యండోయ్" అని వూతం ఇచ్చేశారాయన.

ఇది వరకట్లానే ఈ సారి కూడా ఎవరు ముఖ్యమంత్రి అయితే వారి ముఠా నంటి పెట్టుకునుండాలనుకున్నారు. ఎలా వోలా ఆ మంచి శాఖ దక్కించుకుని హీన పక్షం ఒక కోటికి పడగెత్తాలనుకున్నారు. మెల్లగా యువజన సంఘం ద్వారా కొడుకుని కూడా రాజకీయాల్లోకి దింపాలనుకున్నారు. సంపాదన పత్రికల ప్రతిపక్షాల 'అసూయ' కళ్ళల్లో పడకుండా ఎక్కడెక్కడ ఏయే రకాలుగా ఎవరెవరి పేర్ల మీద మదుపు పెట్టాలో ఆలోచించి పెట్టుకున్నారు.

అవాళంతా వుల్లాసంగానే వున్నారు. ప్రత్యర్థిమీదా అతడి పార్టీ మీదా జోకులు కూడా వేశారు.

చీకటి పడుతుండగా ఓ పిడుగు లాంటి వార్త తెలిసింది.

బాణా సంచాకి ప్రత్యర్థి మనుషులు అరర్డరిచ్చార్ట !

మొదలు తెగిన మ్రానులా కూలబడి పోయారు అప్పారాయుడు.

అంతా కళ వళ పడ్డారు. డాక్టరొచ్చాడు. విశ్రాంతి కావాలన్నాడు.

అదే కరువయ్యిందాయనకి.

ప్రతి పక్షపు అభ్యర్థి విజయోత్సవానికి ఏర్పాట్లు చేసుకునేంత భరోసా కలిగిందంటే ఖచ్చితంగా అతడికి గెలిచే అవకాశాలున్నట్టే లెఖ్ఖ !

సర్వం కోల్పోయిన వాళ్ళా డీలా పడిపోయారు.

పార్టీ వారూ అనుచర గణమూ గట్టిగా ధైర్యం చెప్పలేక పోయారు. అందరి గుండెల్లోనూ బితుకు బితుకు మంటూ భయం వెలుగు తోంది !

ఏదైతే అది అవ్వనీ - మీరు ఆరోగ్యంగా వుంటే అంతే చాలన్నారు ఇంట్లో వాళ్ళు.

ఆయనలా అనుకోలేకపోయారు.

పదవి లేకపోతే వూపిరాడదన్నారు.

ఎన్నికల్లో ఓడిపోయిన వాడూ పెళ్లాం వదిలేసిన వాడూ ఒకటేనన్నారు. గాలి ఇలా మారుద్దని ముందే తెలిసుంటే ప్రతి పక్షం టిక్కెట్టు చేజిక్కించుకునే వాణ్ణి కదాని వాపోయారు.

అంతే కాదు.

ఆ రాత్రి చాలా పశ్చాత్తాపపడ్డారు కూడా.

ముందు చూపు గల ఏ నాయకుడైనా సరే మొదట తన స్థానాన్ని పదిలం చేసు కుంటాడు. తన నియోజక వర్గాన్ని స్వంతబిడ్డలా భావించి కృషి చేస్తాడు. అక్కడి అభివృద్ధికి తానే కారణమనే కాదు తానులేకపోతే అక్కడ మరి అభివృద్ధి పనులు జరగవని మెజారిటీ జనం అనుకునేలా ప్రవర్తిస్తాడు. అటువంటి వాళ్ళు మహా ప్రభంజనాలక్కూడా తట్టుకుని నిలబడ్డారు. రాష్ట్రదేశ రాజకీయాల్లో రాణించారు.

ఆ చిన్న సత్యం తను విస్మరించాడు. నియోజక వర్గాన్ని నిర్లక్ష్యం చేశాడు. ఇప్పుడు వగచి ప్రయోజం ఏమిటి ?

గత ఎన్నికల్లో ఎవరూ చేయనన్ని వాగ్దానాలు చేశారు. పాఠశాలలూ ఆసుపత్రులూ పెట్టిస్తాననీ రోడ్లు వేసేట్లు చూస్తాననీ బలహీన వర్గాలకి వూరూరా కాలనీలు శాంక్షన్ చేయిస్తాననీ మహిళలకి మరుగుదొడ్లు కట్టిస్తాననీ కాలువలు వెడల్పు చేయించి పల్లపు ప్రాంతం ముంపుకి గురికాకుండా చూస్తాననీ ఎన్నో ఎన్నో చెప్పేడు. ప్రజలందరి సమస్యలూ వుఫ్ కాకి చేసేస్తానన్నట్లుగా మాట్లాడాడు.

## రవికిరణ్ కు కుమార్ గంధర్వ అవార్డు

మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన కుమార్ గంధర్వ అవార్డును ఈ ఏడాది చిత్ర వీణ విద్వాంసుడు ఎన్. రవికిరణ్ అందుకున్నారు. ఈ అవార్డుకింద 51వేల రూపాయలు, తామ్రపత్రం ఆయనకు అందచేశారు. ఈ అవార్డును అందుకున్న మొదటి కర్ణాటక విద్వాంసుడు ఎన్. రవికిరణ్.

1993లో హిందుస్థానీ గాత్ర సంగీత విద్వాంసుడు అజయ్ చక్రవర్తి, 1994లో సితార విద్వాంసుడు బుద్ధాదిత్య ముఖర్జీ, 1995లో హిందుస్థానీ గాత్రసంగీత విద్వాంసులు రాజన్, సాజన్ మిశ్రాలు సంయుక్తంగా ఈ కుమార్ గంధర్వ అవార్డులను అందుకున్నారు.

—సప్తస్వర

★ స్త్రీ యొకనిని ప్రేమించుచు యింకొకనితో కాలము గడపగలదు. కాని పురుషుడట్లా సులభముగా చేయలేడు. లోకమీ విధముగ సమర్చబడక పోయినచో సృష్టికే యాటంకము రాగలదు.

★ స్త్రీ చేసే ప్రతి మోసంలోనూ, పురుషుడి అక్రమ దౌర్జన్యం కనిపిస్తుంది.

— చలం

కానొక్కటీ నెరవేర్చలేదు. గెలిచేక చిత్రంగా ఒక్క వాగ్దానమూ గుర్తు రాలేదు !

తన్నూ తన ముఠా తన పదవీ అంటూ ప్రాకులాడాడు. తన స్వార్థం కోసం పార్టీ మార్చినా తన నెన్నుకున్న జనానికి పూరడించే సమాధానం కూడా చెప్పలేకపోయాడు.

ఇప్పుడు జనం అవసరం వచ్చి పడింది. గనుక మళ్ళీ వాళ్ళ గురించి ఆలోచిస్తున్నాడు. చింతిస్తున్నాడు. పశ్చాత్తాపపడుతున్నాడు.

ఎంత చిత్రంగా వుంది తన ప్రవర్తన ! తలచుకుంటే తనకే సిగ్గుగా వుంది !

క్షీర సాగరమథనంలోంచి హాలాహలమూ పుట్టింది అమృతమూ పుట్టింది.

ఎన్నికలు కూడా అలాటి కార్యమే.

అందులోంచి ఏమైనా రావొచ్చు. ఏమైనా జరగొచ్చు. పదవి చేత బట్టవచ్చు పుట్టగతుల్లేకుండా పోనూ వచ్చు. మహామహులు మట్టి కరవొచ్చు. గడ్డి పరకలు జెయింట్ కిల్లర్స్‌గా మారనూ వచ్చు.

తన విషయంలో ఏం జరగబోతోందో ! రాజు వేషం వేస్తాడో ఫకీరు పాత్రకి సిద్ధపడాలో రేపు తేలిపోతుంది !

అతి కష్టం మీద తెల్లవారింది.

పాతిక లంఖణాలు చేసిన వారిలా వున్న అప్పారాయుడ్ని చూసి అంతా విస్తుబోయారు. కాళ్ళలోంచి వణకు పుట్టు కొస్తొంటే గెలుపుమీదేనని చెప్పలేక పోయారు. తమకు తెలీని వార్త లేవో ఆయనకి తెలిసుంటాయని అనుమానపడ్డారు.

"మీరు నెగ్గితే ఆ ఏడు కొండల వాడికి తలనీలాలిస్తానని మొక్కుకున్నానండి. ఆ పద మొక్కులవాడు అన్యాయం చెయ్యడు" అంది ఇల్లాలు.

ఆవిడ మాటల మీదెంతో విశ్వాసం కలిగింది.

అవాటుకి భిన్నంగా స్నానాదులు ముగించగానే పూజా మందిరంలో కెళ్ళారు. చేతులు జోడించారు. లెంపలేసుకున్నారు.

"తప్పై పోయింది స్వామీ. ఇంకెప్పుడూ జనానికి ద్రోహం చెయ్యను. ఈ సారికి క్షమించి గెలిపించు. నీ కొండకి నడిచొచ్చి నిలువు దోపిడీ ఇచ్చుకుంటాను".

అప్పుడు చిత్తశుద్ధితోనే అన్నారా మాటలు.

దేవుడు క్షమించినట్టూ ఎంతో బలం వచ్చినట్టూ విజయం తనదేనని రూఢీ అయినట్టూ పొంగిపోయారు. హాల్లోకి వెళ్ళి అక్కడ చేరిన అందరికీ నమస్కరించారు. హుషారుగా పలకరించారు.

ఎంతో ప్రశాంతంగా కన్పిస్తోన్న ఆయన్ని విచిత్రంగా చూశారంతా. హఠాత్తుగా ఎందుకింత మార్పువచ్చిందీ అని గింజుకున్నారు కొందరు. బ్యాలట్ బాక్సులు మార్చడం లాంటి తమకు తెలీని ఏర్పాట్లేవో చేసేసి వుంటార్లే అనుకున్నారు కొందరు.

ఏమైతేనేం ఒక్కసారే వుత్సాహ వాతావరణం అలుముకుందాయన శిబిరంలో.

"కౌంటింగ్ మొదలు పెడుతున్నారండీ. అటు సూర్యుడిటు పొడిచినా సరే గెలుపు మనదేనండీ. మళ్ళీ మన పార్టీ అధికారం లోకి రావడం ఖాయమనుకోండి. సాయంత్రం రాష్ట్రం మొత్తం అదిరిపోయేలా మిమ్మల్ని వూరేగిస్తామండీ. దెబ్బకి మంత్రిపదవి వచ్చి మీ ఒళ్ళో వాలవలిసిందే" ఓ కాకారాయుడన్నాడు.

చిర్నవ్వే సమాధానంగా ఇచ్చారాయన.

కౌంటింగ్ మొదలైంది.

అన్ని గుళ్ళల్లోనూ కొబ్బరి కాయలు పగిలాయ్.

జయ జయ నినాదాలు పెద్ద పెట్టున మోగాయ్.

"లెక్కింపు ప్రారంభమైన ఈ సమయం వుంది చూశారూ ఇది తమకి పూర్తిగా అనుకూలంగా వుందండి. తమకి రాజయోగం ఖాయం" జ్యోతిష్యశాస్త్రి అన్నాడు.

తల పంకించారు అప్పారాయుడు.

రేడియోలోంచి ఎన్నికల ప్రత్యేక వార్త లొస్తున్నాయి. మెల్ల మెల్లగా చెమటలు పట్టసాగాయి. నిముష నిముషానికీ ధైర్యం సన్నగిల్లసాగింది. కాస్సేపటికే వుత్కంఠ కోరల్లో చిక్కుకు పోయారాయన.

అసహనం, విసుగు, కోపం, ముచ్చెమటలు, దేవుర్తించిన మొఖం. గట్టిగా కొట్టుకునే గుండె. పరుగులు తీసే రక్తం. నీరసం, నిరాశ, నిరుత్సాహం.


రకరకాల అవస్థలకి లోనవుతూ భరించరాని టెన్షన్‌తో వూగిపోతున్నారు. వేగిపోతున్నారు. విసిగిపోతున్నారు.

"మీరు ఆధిక్యతలో వున్నారండీ" ఎవరో వార్త తెచ్చారు.

ఒక్కసారే ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి శిబిరంలో.

ఎండి బీటలు పడిన భూమి మీద పన్నీటి జల్లు కురిసినట్టు పొంగిపోయారు. పులకించి పోయారు. పరమానంద పడిపోయారు అప్పారాయుడు.

జనం చాలా మంచి వాళ్ళు. తను చేసింది మరచి మళ్ళీ తనకే పట్టం గడుతున్నారు. నిజానికి తనేమీ చెయ్యలేదని ఫీలవుతున్నాడు గాని తను చాలా చేశాడు. ఏదో కాస్త సొమ్ము చేసుకుంటే నేం ఎందరు కాంట్రాక్టర్లకి అధికారులకీ వ్యాపారులకీ సాయపళ్ళేదు ? అసలు ప్రభుత్వం చేసిన ప్రతి మంచి పనిలోనూ తన పాత్ర వున్నట్టే కదా !



## కథక్ డ్యాన్సర్ మాయారావుకు శాంతలా అవార్డు

శాంతలా ఆర్ట్స్ అకాడమీ1995 –96 సంవత్సరానికి గాను శాంతలా అవార్డును ప్రముఖ కథక్ డ్యాన్సర్ మాయారావుకు ప్రకటించింది. బెంగుళూరులో ఇటీవల జరిగిన ఒక కార్యక్రమంలో డ్యాన్సర్, కొరియోగ్రాఫర్ అయిన మాయారావుకు ఈ అవార్డును అందచేశారు.

–లాస్య

అందుకనే తనకి ఓట్లేశారు. ఇంకేం ఫర్లేదు. తనకింక ఢోకా వుండదు. ఈ సారి మంత్రి పదవి ఖాయం. మెల్లగా కులస్తులందర్నీ ఒక త్రాటి మీదకు తెచ్చి వారి నాయకుడిగా పేరు తెచ్చుకోవాలి. అసమ్మతి బాగా రాజెయ్యాలిసమ్మతి అసమ్మతి గొడవల మధ్య రాజీ వ్యక్తిగా తను ముఖ్యమంత్రి గద్దెనెక్కాలి. ఎక్కాలేమిటి ఎక్కి తీరతాడని జ్యోతిష్య పండితులు నొక్కి చెబితేనూ !

అప్పటికప్పుడు బజారు నుండి స్వీట్సు తెప్పించి పంచి పెట్టించేశారు. తను విజయుడై నట్టే వుందాయనకి.

స్వీటు తినడం పూర్తి కాకుండానే పిడుగు లాంటి వార్త వచ్చింది.

తనకంటే ప్రత్యర్థి సుమారు ఐదువేల మెజార్టీలో వున్నాట్ట !

ఇలా ఎలా జరిగింది ?

"పల్లపు వాళ్ళు బాక్సులు తెరిచి లెక్కిస్తున్నారండి ..."

ఎవరో అన్నారు జనాంతికంగా.

అయితే భయపడినంతా అయ్యిందన్న మాట. ఆ పల్లపు వాళ్ళ వాళ్లు కాలువలు లోతు చేయించలేదనే కోపంతో కక్ష తీర్చుకున్నారన్న మాట !

'ఓ దౌర్భాగ్యుల్లారా ! ఎంత పని చేశార్రా. ఈ సారి మీకు తప్పకుండా మేలు చేద్దా మను కుంటున్నానే నా వెన్నులో పిడిబాకు దింపుతారుట్రా ! నన్ను ఓడించి నా రాజకీయ జీవితానికి సమాధి కడతారుట్రా. ఎంత రాక్షసుల్రా మీరూ !

ఆక్రోశంతో అల్లల్లాడి పోతున్నారు. దుఃఖం వెల్లువైంది. నోట్లొంచి శాపనాకారాలు ఎగిరి వస్తున్నాయి.

లోపలి గదిలోకెళ్ళి తలుపులు బిగించు కుని ఒంటరిగా కూర్చుని విస్కీ సీసా సీలు విప్పారు.

పావు గంట గడిచింది. కళ్ళు ఎర్ర బడ్డాయి. నిషా శరీరాన్ని సన్నగా వూపుతోంది. అయినా ఓటర్లు కన్పిస్తే చాలు పీక పిసికి చంపేద్దామన్నంతగా మండుతున్నారు.

తలుపులు దబ దబ బాదారు.

"ఓహ్ ! అంతా అయిపోయింది కాబోలు. వాళ్ళకి తన మొఖం ఎలా చూపటం ? ఓటమి అంటే సగం చావే కదా. పోనీ ఆత్మహత్య చేసుకుంటే ?

అదే మంచిది. అప్పుడిహ ఏబదుద్దా యినీ సీటు కోసం దేబిరించక్కర్లేదు. కూటికి శికాణా లేని వెధవలకి దండాలెట్టి ఓట్లు అర్థించక్కర్లేదు. నానా గడ్డీ కరిచి పెద్ద నాయకులకి డబ్బు మూటలందించక్కర్లేదు. పార్టీ ప్రముఖులకి ఆడాళ్ళని తార్చీ మందు గ్లాసులందిచ్చీ కాళ్ళు పిసకక్కర్లేదు. ఛీ వెధవ బ్రతుకు ! ఇదీ ఓ బ్రతుకేనా ? చావేనయం ముమ్మాటికీ.

మళ్ళీ జన్మంటూ వుంటే ఛస్తే రాజకీయాల్లోకి దిగడు. ఏదో ఒక వృత్తి చేసుకుని కడుపు నింపుకుంటాడు తప్ప ఈ దగుల్బాజీ గూండాగిరీ చెంచాగిరీ వూసరవెల్లి రాజకీయా ల్లోకి పదవుల పరుగు పందాల్లోకి అడుగు పెట్టనే పెట్టడు. సిగ్గూ ఎగ్గూ చీమూ నెత్తురూ మంచీ మమతా భక్తీ విశ్వాసం సేవవుపకారం ఏమీ లేని దరిద్ర రాజకీయాల వంక కన్నెత్తి చూడడు గాక చూడడు. అవి తన లాటి మంచి వాడికి పనికి రావు కూడా. మంచికి ఈ రోజుల్లో స్థానం లేదనటానికి తన ఓటమే ప్రత్యక్ష వుదాహరణ.

తను కొన్ని కట్టు బాట్లకి కట్టుబడి వున్నందునగానీ ఎలాగైనా గెలవటమే ముఖ్యమనుకుంటే అడ్డదార్లు తొక్కి తేలిగ్గా గెలిచేసేవాడు. ప్రత్యర్థిని కొనేసో కాళ్ళు పట్టుకు లాగేసో అతడి కులపు ఓట్లు చీల్చడానికి డమ్మీని నిలబెట్టో గుడిసెలు తగలబెట్టి సానుభూతి పొందో బ్యాలట్ బాక్సులు ఎత్తుకుపోయే రౌడీల్తో ఓటర్లని భయపెట్టో ఏదో చేసి పెద్ద మెజార్టీతో - రికార్డు మెజార్టీతో గెలిచే వాడు ..'

తలుపులు బాదేస్తూ గట్టిగా అరుస్తు న్నారు. బయట చాలా కోలాహలంగా వుంది.. జయ జయ నినాదాలు మార్మోగు తున్నాయి.

అప్పారాయుడి నుదురు ముడి వడింది.

ఏవిటంత హడా విడి ?

కొంపతీసి తను గెలిచెయ్యలేదు కదా ?

ఆయన గుండె ఝల్లు మంది. సరిగ్గా అప్పుడే టపాసులు పేలాయి.

దభీమని తలుపులు తీశారు.

జనం త్రోసుకుంటూ వచ్చి దండలు వేశారు. ఆయన్నెత్తేసి జైజైలు కొడుతూ తీసుకుపోయారు. బాణా సంచా ఎడా పెడా కాల్చేస్తున్నారు.

టాపు లేని కారు వచ్చింది.

బ్యాండు మేళం వచ్చింది.

రంగ రంగ వైభోగంగా వూరేగారు అప్పారాయుడు.

మర్నాడు యమ్మెల్యేగా గెలుపొంది నట్టు పత్రం తీసుకున్నారు. ఇంటిని అయిదేళ్ల పాటు అద్దెకిచ్చెయ్యమని దగ్గరి వాడికి పుర మాయించారు. భార్యా బిడ్డల్తో కలిసి భాగ్య నగరానికి ఎగిరి పోయారు శ్రీమాన్ అప్పా రాయుడు గారు.